# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 228 | హైదరాబాద్ | ఆదివారం | 01- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## రైతు రుణమాఫీ చేసిన
# చరిత్ర మాదే

- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి




**మహబూబ్‌నగర్, నవంబర్ 30ప్రజాక్షేత్రం:**

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే మిగతా 2లో..

### తమిళనాడును వణికిస్తోన్న
## ఫెంగల్ తుఫాన్

- కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి
- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన






**చెన్నై, నవంబర్ 30ప్రజాక్షేత్రం:**

ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ మిగతా 2లో..

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం







2 లో

## రాష్ట్రవ్యాప్తంగా
## 64లక్షల మందికి పింఛన్లు

- పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే
- 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం
- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా
- రాయలసీమను రతనాల సీమగా మార్చుతా
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం
- గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయి
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు
- నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి



**నేమకల్లు,నవంబర్ 30ప్రజాక్షేత్రం:**

అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మిగతా 2లో...

### ప్రాణాంతక వైరస్‌లు
## స్వైరవిహారం

- హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్
- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు



2 లో

### పులి సంచారంతో
## వణికిపోతున్న ప్రజలు

- ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్



**ఆసిఫాబాద్, నవంబర్ 30 ప్రజాక్షేత్రం:**

ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు మిగతా 2లో..

### ఏసీబీకి చిక్కిన
## అవినీతి తిమింగలం

- ఏఈఈ నిఖేష్ కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైనే



**హైదరాబాద్, నవంబర్ 30 ప్రజాక్షేత్రం:**

తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటి పారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు మిగతా 2లో..

## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్





2 లో

## రైతుబంధును
# శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

- బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
- ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
- కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 30ప్రజాక్షేత్రం:**

ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్య రాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు.



రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని మిగతా 2లో...

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 30 ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై




సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ మిగతా 3లో...

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

మెదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడా నికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు. వనపర్తిలో చదువు కుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తర వాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతు న్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషం గా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశార న్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టు ల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్య ం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పా రు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డు పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరో పించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచిం చారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడు లు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా అని ప్రశ్నించారు. విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్ కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగా లు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్ల లో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరి కీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుంద ని చెప్పారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్‌కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగు పడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారు తున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతు ల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవం త్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చింద ని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వ రం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవ లేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

హైదరాబాద్, నవంబర్ 30(ప్రజాక్షేత్రం:

గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నా యి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవు తోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపా లు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారిం చడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసు కోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30 ప్రజాక్షేత్రం:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫ్ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

మెదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపు మాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుం దని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

ఢాకా, నవంబర్ 30(ప్రజాక్షేత్రం:

ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

మెదటిపేజీ తరువాయి

తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించా రు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చా మని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకు ండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూ రులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జన జీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సము ద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమా నాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలల కు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడు తురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షా ల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిం చారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమ రుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగం తో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళ నాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చి మ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలి పింది. . తుఫాను తీరం దాటే సమయంలో భారీవర్షాలు, ఈదు రు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీ పురం, విల్లు పురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణా మలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరు చిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ ్షలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛను

మెదటిపేజీ తరువాయి

పెన్షన్ అందిం చడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీజగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎంమాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మంది కి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛ ను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మి కులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటు న్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభి మానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంత మని ఈ నియోజకవర్గం ఏడారిగా మార కుండా చర్యలు తీసుకు న్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ. 4,500 కోట్లు, రాయల సీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రత నాల సీమగా మారుస్తా నని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50లక్షల మంది గ్యాస్‌బుక్ చేసుకున్నారని సిలిండ ర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలి పారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశం లోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయా రైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లల కున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచా లని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రా నికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలి పారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తా మని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ము తు న్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటా యని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యా నించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తా చెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటిం టికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టు బడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందిని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగి నా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

మెదటిపేజీ తరువాయి

అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

మెదటిపేజీ తరువాయి

జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమా స్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగు తున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణ లో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసు లో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్‌తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టు బడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్ వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహి తుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 -రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడిన ట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్ లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదు లు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## పాఠశాలలకు కావలసిన కనీస వసతులు కల్పిస్తాం..

- పంచాయతీరాజ్ అధికారులు



**పెద్దేముల్ నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తాండూరు పంచాయతీరాజ్ అధికారులు సత్యనారాయణ, నాగభూషన్ పేర్కొన్నారు. శనివారం పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలను పంచాయతీరాజ్ ఈఈ మరియు డిఈ లు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులు తదితర అంశాలను పంచాయతీరాజ్ అధికారులకు తెలియజేసినట్లు టిపిసిసి మైనార్టీ కన్వీనర్ రియాజ్, ప్రధానోపాధ్యాయులు అక్కమహాదేవి వెల్లడించారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించి, కావలసిన మౌలిక వసతులు వెంటనే మంజూరు అయ్యే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రియాజ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అక్కమాదేవి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి ఏ.ఈ శ్రావణ్ కుమార్‌కు ఘనంగా సన్మానం



**వికారాబాద్, నవంబర్ 30( ప్రజాక్షేత్రం):**

మర్పల్లి మండలం పంచాయతీ రాజ్ ఏ ఈగా ఎనలేని సేవలందించి మండలంలోని ప్రజలందరి మెపు పొంది, నేడు పదవి విరమణ చేసిన శ్రావణ్ కుమార్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మానం కార్యక్రమానికి మాజీ సర్పంచ్లు, అధికారులు వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ఏ.ఈ శ్రావణ్ కుమార్ చేసిన సేవలకు అటు అధికారులు ఇటు ప్రతినిధులుప్రజలు తదితరులు కొనియాడారు.

## అధికారిక ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



**దమ్మపేట నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

దమ్మపేట మార్కెట్ కమిటీ, పాలకకమిటీ నియామక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వాసం రాణీని ఛైర్ పర్సన్గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో 12 మంది కమిటీ సభ్యులతో కూడిన జీవోను మార్కెట్ కమిటీ అధికారుల చేతుల మీదుగా వాసం రాణి అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఛైర్ పర్సన్ను శాలువాతో సన్మానించారు.

## మహిళకు విద్యుత్ షాక్



**ములకలపల్లి నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రలో విద్యుత్ అదికారుల నిర్లక్షము కరెంట్ తీగ పైన తెగిపడి విద్యుత్ షాక్‌తో మహిళకు తీవ్ర గాయాలు . ప్రాణాపాయ స్థితిలో వెంకట లక్ష్మి మెరుగైన వైద్యం కోసం పాల్వంచ కి తరలింపు గ్రామంలో కరెంటు తీగలు వేలడ పడ్డ అధికారులు పట్టింపు లేదని గ్రామస్తులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తీగల మరమ్మత్తు చేయాలని ప్రజల కోరుచున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను అందచేసిన హెూప్ ఫౌండేషన్



**శేరిలింగంపల్లి నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

గంగారాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెూప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ యూనిఫామ్ ల తో పాటు బెల్టులను అందచేయడం జరిగింది. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమలో పాల్గొన్న కొండ విజయ్ కుమార్ విద్యార్థులకు యూనిఫామ్ లు, బెల్టులు అందచేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్, విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణ వేణి, సంజీవ్ కుమార్, భీమన్న, నరహరి, వాణి, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా

- వ్యవసాయ కార్మికులకు 12000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి

**ములకలపల్లి నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ప్రకటించింన ఆరు గ్యారంటీలలో వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మాస్ లైన్ పార్టీ కార్యాలయం నుండి ములకలపల్లి మెయిన్ సెంటర్ గుండా తహాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహచి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దార్ పుల్లారావు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, ములకలపల్లి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ప్రతి వ్యవసాయ కార్మికుల






సంవత్సరానుకి రూ 12000 ఇస్తామని చెప్పారని ప్రభుత్వం ఎర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న ఇంత వరకు వ్యవసాయ కార్మికులకు ఎటువంటి సహాయం అందించలేదని అన్నారు.అదేవిధంగా 45 లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని,2.91లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని నోరులేని వ్యవసాయ కేటాయింపులు లేవని,వ్యవసాయ ఉత్పత్తులకు కూలీల శ్రమనే మూలమైనప్పటికీ,మన పాలకులు వీరి జీవితాలను ఘోరమైన నిర్లక్ష్యానికి గురి చేస్తున్నార ని,పాలకులు వారి రాజకీయ పార్టీలు తెస్తున్న సంక్షేమ పథకాలు గౌరవప్రదం లేని పథాకాలు మన వ్యవసాయ కూలీలను బిక్షగా లుగా చేస్తున్న పథాకాలుగా వున్నాయి అన్నారు.అందుకే వ్వవ సాయ కూలీల సమస్యల పరిష్కారానికి అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 న ములక లపల్లి లో,డిసెంబర్ 2 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపట్టింది.ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికు లు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి సహరించాలని కోరారుఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి శాస్త్ర బోయిన వెంకటేశ్వరరావు,ఎర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,పద్దం లక్ష్మణరావు,నూపా సరోజని,మిడియం నరేష్,కారం యర్రయ్య,కీసరి బాబురావు,పాయం రాజులు, మడివి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజవర్గం రైతు పండుగలో రేవంత్ రెడ్డి సహా మంత్రులు ఎంత మొత్తుకున్నా దండుగే అయ్యింది

- ఆడంబరంగా ర్వహించిన కార్యక్రమం యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఉసూరు మనిపించింది



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్ 30 (ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏడాది పూర్తయిన సందర్భంగానైనా రైతులందరికీ రుణమాఫీ, వానాకాలంతో పాటు ఈ యాసంగికి ఇచ్చే రైతు భరోసా మొత్తం కలుపుకొని ఎకరాకు 15వేలు ప్రకటిస్తారనుకుంటే మరోసారి మొండి చెయ్యి చూపారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతు బంధుకు అతీగతీ లేదు.రైతు పండుగ పేరుతో రేవంత్ రెడ్డి రైతులను మాయమాటలతో మరోసారి మోసం చేసారు. కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని కూడా కాంగ్రె స్ పేటెంటే అంటూ గప్పాలు కొట్టుకోవడం సిగ్గుచేటు.కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాదు, మా కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే కోటి 53 లక్షల టన్నుల వరి పండిందని గొప్పలు చెప్పుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లు ఉంది. మీరు చెప్పిన ప్రాజెక్టులు 2014లో కూడా ఉన్నాయి. మరి అప్పుడు 68 లక్షల టన్నుల వరి మాత్రమే ఎందుకు పండింది రేవంత్ రెడ్డి 2023-24 నాటికి కోటి 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఎలా సాధ్యం అయ్యింది2014-15 లో లక్షా 31 వేల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం 2023 నాటికి 2లక్షల 21 వేల ఎకరాలకు ఎలా పెరిగింది చెప్పేవాడికి ఇంగితం లేకున్నా వినేవాడికైనా వివేకం ఉంటది కదా!ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం చూస్తే రైతుల పట్ల ప్రేమ కంటే, గిరిజనుల నుంచి భూసేకరణ చేయడంలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే కనిపించింది.అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని చెబుతున్నవు. పాలమూరు సభ సాక్షిగా ఏ రైతులను బెదిరిస్తున్నావు. పాలమూరు బిడ్డగా ఇది నీకు న్యాయమా రేవంత్ రెడ్డి.ఒకసారి ఫార్మాసిటీ అని గజిట్ ఇచ్చి, బీఆర్ఎస్ పోరాటంతో వెనక్కి తగ్గి ఇప్పుడు పారిశ్రామిక కారిడార్ అని ప్రచారం చేస్తున్నావు. ఎటు వాటమైతే అటు మాట్లాడటం నీకే చెల్లింది.మాకొద్దు ఫార్మాసిటీ అంటూ లగచర్ల లో లడాయి చేసిన గిరిజన బిడ్డలను అరెస్టులు చేసి జైలుకు పంపించావు. ఇప్పుడేమో సొంత జిల్లా ప్రజల మీద ఎంతో ప్రేమ ఉన్నట్లు మొసలి కన్నీరు కార్చుతున్నావు.రుణమాఫీ చేస్తానని

## రైతు పండగా లైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్న మార్కేట్ కమిటి వైస్ ఛైర్మన్



**పెద్దేముల్ నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం సిధించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా పెద్దేముల్ క్లస్టర్ రైతు వేదికలో శనివారం రైతు పండుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన సీఎం లైవ్ ప్రోగ్రాంలో కోటిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని దగ్గర నుండి తిలకించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైఫూస్, మాజీ సర్పంచ్ కిశన్ రావ్, కారోబర్ నర్సిరెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు, మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం, ఏఈఓ వినయ్ కుమార తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో ఘనంగా రైతు పండుగ



**(దమ్మపేట నవంబర్ 30 ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట ఎన్టీఆర్ రింగ్ సెంటర్లో రైతు పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దమ్మపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ వాసం శ్రీను రాణి గారు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో పిఎ కొర్స రవి గారు, సేవా రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు గారు,మాజీ సర్పంచ్ మడకం రాజేష్ గారు,కందుకూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి నవమణి రాజు, గణపా రాము, బొగ్గం యెహెూషువ, మోర%శీ%పూడి వెంకటేశ్వరరావు దొడ్డ భాస్కర్ రావు దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, నిమ్మగడ్డ త్రినాధ్, చల్లగుండ్ల చెన్నకేశవరావు, దొడ్డ సత్యనారాయణ, బాల రామారావు, బాల శేషుబాబు, వాడపల్లి రామారావు , దొండపాటి రామారావు , మాదల నాగబాబు , మాదల చందర్రావు, కర్లపూడి బాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరంగూడలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్

**సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నవంబర్ 30 (ప్రజాక్షేత్రం)**



పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సీజన్-8 ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కబడ్డీ పోటీలకు పటాన్‌చెరు బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించడం, యువతలో క్రీడల పట్ల ఆసక్తి



పెంచడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. క్రీడలు మన ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచిస్తూ, అలాంటి యువతకు ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుంది, అని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. పటాన్‌చెరు యువత మరింత ఆసక్తి కనబరిచినట్లయితే, వారికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించడంలో తాను ముందుండి సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

మెదటిపేజీ తరువాయి

కమిటీ మ్యూచు వల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్ ఫర్లు జరపాలని కొన్ని రోజుల కింద ట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్నే ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన తహసిల్దార్

**భీంగల్ నవంబర్ :30(ప్రజాక్షేత్రం) :**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం భీంగల్ మండలంలోని బడా భీంగల్ ప్రభుత్వ ప్రైమరీ,హై స్కూల్ ను స్థానిక తహసిల్దార్ మహమ్మద్ షబ్బీర్ తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పాఠశా లల ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే భోజనాన్ని వంటగదిని పరి శీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.పిల్లలు తినే ఆహా రాన్ని నాణ్యతతో అందించాలన్నారు.స్కూల్ పిల్లలకు వడ్డించే పప్పులు, కూర గాయలు, బియ్యము,ఇతర సరుకులు ఉండే రూములను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపారు.ఈ తనిఖీలో ఆయన వెంట నాయబ్ తహసి ల్దార్ శ్రీనివాస్,ఎలక్షన్ డిటి అశ్విన్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ఆదివారం 01 డిసెంబర్ 2024

## తాండూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి..





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30( ప్రజా క్షేత్రం):**

నేరాలతో పాటు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. శనివారం సాధారణ తనిఖీలలో భాగంగా తాండూరు పట్టణ పోలీస్‌స్టేషన్ ను తనిఖీ చేశారు. ఎస్పీ నారాయణ రెడ్డి తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డితో కలిసి స్టేషన్ లోని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించి.. ఈ యేడాది స్టేషన్ లో ఎన్ని కేసులు నమోదయ్యాయి.. ఎన్ని కేసులు పరిష్కారం అయ్యాయి.. పెండింగ్ కేసులు ఎన్ని అని ఆరా తీశారు. స్టేషన్ లో సిబ్బంది, కొరత వివరాలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాండూరు పోలీస్‌స్టేషన్ లో కేసుల వివరాలను పరిశీలించడం జరిగిందన్నారు. అక్రమ రవాణా, జూదం, తదితర కేసులు పురోగతిని సమీక్షించడం జరుగుతుందన్నారు. నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తాండూరుకు మంజూరైన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే స్థలాన్ని గుర్తించి టెండర్లను ఆహ్వానించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీంతో పాటు తాండూరు లో ట్రాఫిక్ సిగ్నళ్లను పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా కొన్ని ప్రాంతాలలో కూడా సిగ్నళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా తాండూరు పోలీస్‌స్టేషన్ కు 97 మంది కానిస్టేబుళ్లు రావడం జరిగిందని తెలిపారు. ఇందులో 66 మంది ఏఆర్ విభాగం నుంచి రాగా మిగతా కమ్యూకేషన్ సిబ్బంది వచ్చారని తెలిపారు. మరోవైపు తాండూరులో అక్రమ ఇసుక రవాణాపై పోకస్ పెట్టడం జరిగిందన్నారు.మైన్స్, రెవెన్యూ నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు చేస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఈ 10 నెలల్లో 85 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. అంతకుముందు పోలీస్‌స్టేషన్ ను సందర్శించడానికి వచ్చిన ఎస్పీకి స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. స్టేషన్ లో విధులు, కేసుల పరిష్కారంలో కీలకంగా పనిచేసిన కానిస్టేబుళ్లను ఎ స్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐలు, ఏఎస్ఐ. కానిస్టేబుళ్లు ఉన్నారు

## మహబూబ్ నగర్‌లో జరిగే రైతుపండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ..




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30( ప్రజా క్షేత్రం):**

భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా అత్యధిక మొత్తంలో రైతు రుణ మాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు ప్రభుత్వంగా విశేష ఆదరణ పొందుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరవుతున్న తరుణంలో... వికారాబాద్ మున్సిపాలిటీ నుంచి మహిళ రైతులతో తరలి వెళుతున్న బస్సును చైర్ పర్సన్ గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తహశీల్దార్ సిహెచ్ నరేష్ ఆకస్మికంగా తనిఖీ



**దమ్మపేట నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

మండలం కేంద్రంలోని అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తహశీల్దార్ సిహెచ్ నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భోజన మెనూ కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎప్పటి కప్పుడు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంక వీరస్వామి గారు పాల్గొన్నారు

## విశ్రాంత ఉద్యోగులను సత్కరించిన ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపా ధ్యాయరాలుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన దాడి జగదాంబ ను ఏపీ అర్బన్ ఫైనాన్స్ %డ% ఇన్ఫ్రా స్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్య నారాయణ ఘనంగా సత్క రించారు ఈ సందర్బంగా ఉపా ధ్యాయరాలుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు అనంతరం ఇటీవల రైల్వే స్టేషన్ సూపరిడెంట్ గా పదోన్నతి పొందిన ఆడారి గోవింద రావు మాస్టారుకు శుభా కాంక్షలు తెలియజేసారు.

## టీటీడీ బోర్డు మెంబెర్ మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాలు

- ముఖ్య అతిథిలు మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరుకు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, జయసూర్య, బుడ్డా రాజశేఖర్

**ఓర్వకల్ 30 నవంబర్ : ప్రజాక్షేత్రం )**

ఓర్వకల్ మండలం లోని కాల్వబుగ్గ రామేశ్వర దేవాలయం నందు కార్తీక మాస వనభోజనా కార్యక్రమం నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబెర్ మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిలుగా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరుకు, ఎమ్మెల్యే లు గౌరు చరిత రెడ్డి, జయసూర్య, బుడ్డా రాజశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్బంగా మంత్రులు ఎమ్మెల్యే లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా తెలుగు దేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో కార్యకర్తలు





నాయకులు పాల్గొనినందుకు అభినందనలు తెలియజేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్తుతుందని తెలియజేసారు కొంత మంది వైస్సార్సీపీ నాయకులు అనవసరంగా అబండాలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు మా నాయకుడు ముఖ్య మంత్రి చంద్రబాబు గతం లో ఇచ్చిన 6 పథకాలు ఒక్కొకటిగా నెరవేరుస్తున్నారు ముందుగా మెగా %ఇూజ%, ఎన్టీఆర్ పించని భరోసా, దీపం పథకం ఇచ్చారు త్వరలో ఉచిత బస్సు కూడా చేస్తామని తెలియజేసారు. కార్తీక శనివారంను అందరం ఒక తాటి మీదకు వచ్చి జరుపుకోవడం ఎంతో సంతోషంగ ఉందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి, మంద్రశివనందరెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఉప అధ్యక్షులు మోహన్ రెడ్డి, పాలకొల్లు సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ గోవిందా రెడ్డి, మాజీ బుగ్గ చైర్మన్ పెద్దస్వామి, విజయభారతి, మహబూబ్ భాష, %ఎఇ% సుబ్బారెడ్డి, విక్రమ్, గడ్డం నాయకు, జయకృష్ణ, రాము, ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

**మాక్లూర్ నవంబర్ 30( ప్రజాక్షేత్రం )**

మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను, నర్సింగ్ విద్యారినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తి స్థాయిలో జరిగాయా బోధనా తరగతులు సక్రమంగా కొనసాగుతున్నాయా అని ఆరా తీశారు. నర్సింగ్ కాలేజ్, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ, ప్రధాన రహదారి నుండి కాలేజీ వరకు రోడ్డు





నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కంపోనెంట్ నిధులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంజూరీ లభించిన పనులను తక్షణమే ప్రారంభించాలని, వివిధ దశలలో పెండింగ్లో ఉన్న ఇతర పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోనికా విలాసిని,ఎమ్మార్వో శేఖర్, ఆర్ఐ షఫీ ,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బిజెపి ఎంపీలను కలిసిన వికారాబాద్ జిల్లా బిజెపి బృందం..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజా క్షేత్రం):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికిషన్ రెడ్డి,మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులుఈటల రాజేందర్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ





అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి నియోజ కవర్గ నాయకులతో కలిసి మర్యాదపూర్వ కంగా కలి సిన, జిల్లా దిశ కమిటీ మెంబర్, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డి నేటర్ "వడ్ల నందు".

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- AITUC డిమాండ్




**అశ్వరావుపేట నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లి ఖార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మధ్యానం అశ్వారావుపేట సీపీఐ పార్టీ ఆఫీస్(సయ్యద్ మియాజానీ భవన్ )లో జరిగిన పట్టణ ఏఐటీయూసీ ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను కార్పొరేట్ బహుళ జాతి ఇన్సూరెన్స్ కంపెనీలకు ధారాదత్తం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను పోరాటాల ద్వారా తిప్పి కొడతామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముప్పై లక్షల మంది భావన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలను కాపాడుకుంటూ మరిన్ని సంక్షేమ పథకాలను సాధించటానికి నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.ప్రైవేటీకరణ ప్రయత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత 3 నెలలుగా సంక్షేమ బోర్డు పథకాలకు ధరకాస్తు చేయనీయకుండ మీసేవ పోర్టల్ ఆన్లైన్ బంద్ చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది అని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భావన నిర్మాణ కార్మికులను ఏకం చేసేందుకు,కార్మికులను పోరాటాలకు సిద్ధం చేసేందుకు డిసెంబర్ 4,5 తేదీలలో చ్చంద్ర రాజేశ్వరరావు భావన పాల్వంచ నందు జరిగే భావన నిర్మాణ కార్మికుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ,ఏఐటీయూసీ నాయకులు జలాల్,దోమల అనిల్,అబ్బాస్ ,జక్కం బలరాం, ఎస్ కె రిజ్వానా,విజయ్ కాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలలలోవిద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని..

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా బంద్
- పిలుపు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజాక్షేత్రం ):**

తాండూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంధు పిలుపులో భాగంగా తాండూర్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో బంద్ పిలుపుని జయప్రదం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో పేద పిల్లలు చదువుకుంటున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలలో అనేక ఫుడ్ పాయిజన్ సంఘటనలు వెలుగులోనికి చూస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది అన్నారు.విద్యార్థులకునాణ్యమైన భోజనం అందించలేక పేద విద్యార్థులకు సరైనటువంటి మెనూ పాటించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ అయి అనేక మంది పేద విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల పైన నాణ్యమైనటువంటి విద్యను భోజనానికి మౌలిక సదుపాయలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల కనీస సౌకర్యాలను మెరుగుపరచాలని పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించరాదని వంట షెడ్ ఏర్పాటు చేయాలని పేద పిల్లలు కార్మికుల రైతుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న సందర్భంగా విద్యార్థులకు సరైనటువంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజు అరికట్టాలని డిమాండ్ ఎస్ఎఫ్ఐ తాండూర్ డివిజన్ నాయకులు నవీన్, శ్రీధర్, శ్రీనివాస్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఘన సన్మానం



**విశాఖ, దక్షిణం, నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

మత్స్యకారుల సమస్యలపై ఇటీవల అసెంబ్లీలో గళం విప్పి, మత్స్యకారు లకు అండగాఉంటూ , ప్రజా సేవ చేస్తున్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ని ఆంధ్రప్రదేశ్ మేకనైజ్డ్ ఫిషింగ్ ఆపరేటర్లు అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఫిషింగ్ హార్బర్‌లో వున్న వివిధ సంఘాల పెద్దలు, పాలక వర్గ సభ్యులు గజమాలలు, బొకే లు అందజేశారు. గత పాలకులు ఎన్నడూ మత్స్యకారుల సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడలేదని, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మత్స్యకారుల పాలిట దైవంగా అనేకమంది వక్తులు అభివర్ణించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిషింగ్ ఆర్బర్ మరింత అభివృద్ధి చేసి, మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరికైనా ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, మరిన్ని హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లేడర్ శ్రీమతి వసంత లక్ష్మి జీకే, అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణరావు పాలకవర్గ పాలకవర్గం గౌరవ అధ్యక్షులు అప్పారావు , మరియు కమిటీ సభ్యులు శ్రీ నర్సింగ్ రావు , కూటమి శ్రేణులు రవి , చిన్న, తాతాజీ , సిఎం రమణ , రమేష్ మరియు జేడీ లక్షణరావు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15న నేవీ మారథాన్ -2024

# ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

ఏటా మాదిరిగానే డిసెంబర్ 15వ తేదీన జరిగే 9వ ఎడిషన్ నేవీ మారథాన్ కు పక్కా ఏర్పాట్లు చేయాలని, సమష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం నేవీ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీసు, ఇతర విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. సుమారు 13వేల మంది భాగస్వామ్యం కానున్నారని, దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి మారథాన్ ను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, సమైక్యతా భావాన్ని చాటిచెప్పేందుకు నిర్వహించే ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలయ్యే కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, విజేతలకు బహుమతులు అందజేసేందుకు వీలుగా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు వీలుగా స్టేజీ నిర్మాణం, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాన్ని విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కన్వెన్షన్ హాలు, ఏపీఐఐసీ మైదానాలను వాహనాల పార్కింగు నిమిత్తం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



**విశ్వప్రియ నుంచి ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మారథాన్**

డిసెంబర్ 15వ తేదీ ఉదయం 4.00 గంటల నుంచి 11.30 గంటల వరకు మారథాన్ ను నిర్వహిస్తామని కెప్టెన్ టి.ఆర్.ఎస్. కుమార్ తెలిపారు. ఆర్.కె. బీచ్ వద్ద విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలై ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మేర ర్యాలీ సాగి మళ్లీ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద ముగుస్తుందని చెప్పారు. కళింగ వరకు 21 కి.మీ. పరుగు సాగించిన తర్వాత అక్కడ యూ టర్న్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆఫ్ మారథాన్ కళింగ వరకు, ఫుల్ మారథాన్ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, కెప్టెన్ వినోద్, కమాండర్ వై. కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్ ఉజర్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త మెడికల్ ఖర్చులకు రూ. 10,000 సాయం చేసిన “వాసుపల్లి”

- కూటమిదంతా పబ్లిసిటీ పాలన మాత్రమే...
- త్వరలో ప్రజల్లోకి రానున్న జగనన్న..
- మాజీ ఎమ్మెల్యే దాతృత్వం పై ప్రశంసలు

**విశాఖపట్నం, నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన ఓ యువకుడికి రూ. 10, 000 ఆర్థిక సాయం చేసి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. 37 వార్డ్ వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి కుమారుడు నోళ్ల చంటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఉపాధి కోల్పోయి ఇంటిలోనే అంటున్న ఆయనకు మెడికల్ ఖర్చులకు రూ. 10,000 నగదును శనివారం ఉదయం ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. జరిగిన ప్రమాదాన్ని అడిగి తెలుసుకుని బాధితుడిని పరామర్శించారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ సాయంమందిస్తున్న వాసుపల్లి సేవల పట్ల పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజల అవసరాలు, అభివృద్ధి అందించిన జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల వారికి తోడుగా జగనన్న త్వరలో ప్రజల్లోకి వస్తున్నారని వాసుపల్లి తెలిపారు. సూపర్ సిక్స్ లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేకపోతున్నారన్నారు. కూటమి పాలనలో పబ్లిసిటీ ఎక్కువ.. పాలన తక్కువ అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ అంటూ ప్రచారాలు చేసుకొని మభ్య పెట్టారన్నారు. అర్హుల ఎకౌంట్లో గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని ఆరోపించారు. ఏమీ చేయలేక ప్రజలు జగనన్న కోసమే మళ్లీ ఎదురు చూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 27 వార్డు అధ్యక్షులు సర్వేశ్వర్ రెడ్డి, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు, 33 వార్డు అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్, కలింగ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వేణు, సూర్య, మహేష్, గనగల రామరాజు, చింతకాయల వాసు, ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## పోర్ట్ రోడ్‌లో డంపింగ్ యార్డ్ సందర్శించిన కమిషనర్ సంపత్ కుమార్

- డంపింగ్ యార్డ్‌ను ఆధునికరణ చేయాలి..
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**పెదగంట్యాడ, నవంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

గాజువాక పోర్ట్ రోడ్‌లో ఉన్న డంపింగ్ యార్డ్ను త్వరగా తిన ఆధునికరం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నగర కమిషనర్ సంపత్ కుమార్ కు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్యను వార్డు కార్పొరేటర్ గంద శ్రీనివాసరావు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం ఉదయం కమిషనర్ సంపత్ కుమార్ డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. సందర్భంగా వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ డంపిం గ్ యార్డ్ వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని కమిషనర్ కు వివరించారు. గాజు వాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ సంస్థ ప్రజలు చాలా యాల నుండి ఇబ్బందులు పడుతు న్నారని సమస్యను పరిశీలించి తరగతి గతన పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ ను క్లోజ్డ్ కంపోస్ట్ గా ఆధునికరం చేయాలని, డంపింగ్ యార్డ్ చుట్టూ గ్రీనరీ ని పెంచి కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్య పునరుద్ధరణ కాకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు సూచనలు పరిశీలన తీసుకొని రోజులు కంపోస్ట్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీను, బోండాజగన్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ఇసుకతరలిస్తున్న లారీ సీజ్..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30( ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ జిల్లా దోమ మండలం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తు న్న ఓ లారీని పోలీసులు పట్టుకుని సీజ్ చేసిన ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వరాల ప్రకారం పరిగి పట్టణం నుంచి లారీ దోమ మండలం మీదుగా కులక్చర్ల మండలానికి తరలిస్తున్న క్రమంలో పోలీసులు గోడుగొనిపల్లి శివారులో పట్టుకున్నారు. ఆ లారీకి ఇలాంటి అనుమతులు లేకపోవడంతో లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మహావీర్ వైద్య కళాశాల వైద్య బృందంచే ఈరోజు వికారాబాద్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, %ణవీనూ% వెంకట రమణ, వికారాబాద్ క్లబ్ అధ్యక్షులు లవకుమార్, లయన్స్ క్లబ్ మెంబర్లు, మహావీర్ వైద్యశాల వైద్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడు తూ..మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు నా అభినందనలు. రాజకీయాల కంటే ముందు స్వంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాను. మా కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గ్యాక్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అవసరమైన వారికి సహాయం అందిస్తున్నాను. పరిసర గ్రామాలలో హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేస్తే ట్రస్ట్ తరుపున సహాయం అందిస్తాను. వికారాబాద్ మెడికల్ కాలేజీ నిర్మాణం వేగంగా జరుగుతుంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ జరుగుతుంది. వీటితో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి తెలియజేశారు.



## 5 వ విశాఖ ఆర్గానిక్ మేళాను విజయవంతం చేయండి

- ప్రకృతి ఆధారిత పంటలను ఆహారం ఆరోగ్యకరం
- జలగం కుమార్ స్వామి, భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు




**విశాఖపట్నం, నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

విశాఖ ఆర్గానిక్ మేళాను విజయవంతం చేయండి అని భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమార్ స్వామి కోరారు శనివారం ఉదయం నక్కవానిపాలెం లోని కేశవ్ సేవా సమితి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ నెలలో 5వ తేదీ నుంచి 8 వ తేదీ వరకూ ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ప్రకృతి ఆధారిత పంటలు మేళానిర్వహిస్తు న్నామన్నారు. 5వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మేళా ను విజయవంతం చేయాలని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యకరమన్నారు. రసాయన ఎరు వులు, రసాయన క్రిమి సంహారక మందులు వినియోగించి పండించే పంటలు అనారోగ్యం కలిగిస్తాయని, పర్యావరణానికి నష్టం కలుగుతుందని వివరించారు. గో ఆధారిత ప్రకృతి వ్యవ సాయ దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఈ మేళాలో 5 వ తేదీన ఉదయం 10 గంటలకు రైతుల సమ్మేళనం, 6 వ తేదీన మీ ఆరోగ్యం మీ చేతిలో, 7 వ తేదీ ఫుడ్ ప్రాసెసింగ్, 8 వ తేదీ మిద్దె తోటలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం నేచురల్స్ అశోక్,సత్వా నేచురల్స్ మధుసూదన్ రెడ్డి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు

## ఘనంగా వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

వైజాగ్ జర్నలిస్టు ఫోరంలో నేడు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఏమేల్యే వంశీ కృష్ణ యాదవ్, జాతీయ జర్నలిస్టుల సంఘాల కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వ హించారు. జర్నలిస్టులు నిరంతరం వార్తల సేకరణలో మునిగి ఉన్న జర్నలిస్టులకు ఆట విడుపు కొరకు ఈ క్రీడాలను ప్రతి సంవత్సరం నిర్వహిచడం జరుగుతుంది, ట్రోఫీ మరియు పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ ఏమేల్యే వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల కొరకు జరిగే ఈ క్రికెట్ టోర్నీ లో క్రీడా స్ఫూర్తి అనుభవం ఉన్న క్రీడాకారులు అందరూ పాల్గొని వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 విజయవంతం చెయ్యాలి అని కోరారు. వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 డిశంబర్ 16 నుండి 22 వరకు విశాఖ నగరపాలక సంస్థ ఇందిరా ప్రియ దర్శిని స్టేడియం నిరావహిస్తున్నట్లు తెలియజేశా రు. ఆసక్తి కల్గి న జర్నలిస్టు క్రీడాకారులు డిశంబర్ 7 వ తేదీ లోపు తమ టీం జాబితాలను నిర్వాహులకు అందించాలి. మీడి యా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణలో టోర్న మెంట్ అర్గనైజర్స్ గాజుల గురు ప్రసాద్ రావు, సూర్య ప్రకాశ్ రెడ్డి, కె. మదన్, అమిత్‌లతో పాటు నారాయణ రావు, దేవ త్రినాధ్, తదితరులు పాల్గోన్నారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, క్రీడా కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో, క్రికెట్ టోర్నీ విజయవంతంగా జరగడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చ జరి గింది. ఈ కార్య క్రమం ద్వారా జర్నలిస్టుల మధ్య స్నేహ పూరిత వాతావరణం సృష్టించడం మరియు సమాజానికి స్పష్టమైన సందే శాలను చెలామణీ చేయడం లక్ష్యం అని అవగతమైంది. అంతే కాకుండా, టోర్నీలో పాల్గొనాల్సిన తదుపరి కాల పరిమాణాలపై కూడా సమీక్ష జరిగింది. జట్టుల అంకితభావంతో పాటు, క్రీడా నైతికత మరియు టోర్నీలో ఆటగాళ్లు మరియు అభిమానులు కాపాడాల్సిన ముఖ్యమైన బంధాలను మెదలించడం మరువలేని ముఖ్యాంశాలుగా అయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజుల గురు ప్రసాద్ రావు మాట్లాడుతూ, “క్రీడల ద్వారా బంధం పెరగ డమే కాదు, వ్యవహారంలో అనేక మార్పులు సృష్టించగలది” అని తెలిపారు. మరొకరు సూర్య ప్రకాశ్ రెడ్డి “ఈ క్రికెట్ టోర్నీ మా జర్నలిస్టు లో ఉన్న ఒత్తిడిని తొలగించే ఒక మంచి మార్గమని” వ్యాఖ్యానించారు. ఈ విధంగా, వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 విజయం మరియు ప్రకాశవంతమైన క్రీడా ఉత్సవంగా మారాలని అభిప్రాయపడుతూ, కొత్త ఉత్సాహం కనిపించింది అని తేలిపారు .





## నెలలు గడుస్తున్న పులి హెూరా నే దిక్కు..

- ముజాహిద్పూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ఆవేదన.
- సంవత్సరం కాలంలో అప్పుడప్పుడు గుడ్లు పాలు
- కనీస అవసరాలు,పౌష్టికాహారం కరువు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ మోడల్ స్కూల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నాన్నకు లేని భోజనంతో పస్తులు ఉంటూ వారి గదులు వారే శుభ్రం చేసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి వెంటనే వసతి గృహాన్ని సందర్శించిన డిఈఓ, ఏడాదిలో పది రోజులు మాత్రమే పాలు,రెండుసార్లు గుడ్లు ఇచ్చారు. భోజనం నాసిరకంగా ఉండడంతో ఉపవాసం ఉంటుందామని బాలికలు ఆవేదం వ్యక్తం చేశారు. శుక్రవారం తమ హాస్టల్ ను సందర్శించిన తహసిల్దార్ మురళీధరకు తమ గోడును చెప్పుకున్నారు. హాస్టల్లోనే తమ గదులు తామే సుబ్రం చేసుకుంటున్నామని మరుగుదొడ్లోకి బకెట్లలో మీరు తెచ్చుకుంటూ తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. చలి పెడుతున్న నేలపైనే పడుకుంటున్నాం బెడ్ సీట్లు కూడా ఇళ్ల నుండి తెచ్చుకున్నామని వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పాములు కూడా వస్తే భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎంఈఓ హబీబ్ అహ్మద్ ఈ విషయం తెలుసుకుని వెంటనే డిఇఓ కు తెలియజేయడంతో ఆమె వెంటనే చేరుకోవడం జరిగింది.

## మేకల సంత రైతు గోడన్‌కు స్థలం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్30 ( ప్రజా క్షేత్రం):**



జిల్లా లోని బంట్వారం మండల కేంద్రంలో మేకల సంత మరియు రైతు గోడన్ ఏర్పాటు స్థలం కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ నుంచి వచ్చిన ప్రోసిడింగ్ ను వికారాబాద్ శాసనసభ్యులు మరియు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం. మర్పల్లి మార్కెట్ డైరెక్టర్ పోచారం యాదగిరి, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాలల సింహగర్జనను

# విజయవంతం చేయండి

- కూచిమల్ల సుధాకర్

మాల మహానాడు మండల నాయకులు




**వలిగొండ నవంబర్ 30(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూచిమల్ల సుధాకర్ మండల మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ప్రపంచానికే అన్ని రంగాలలో దిక్సూచి అయినటువంటి భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయ వ్యవస్థకు లేదని అన్నారు. నేడు హైదరాబాదులో జరగబోయే మాలల సింహ గర్జన గోడ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో 30 లక్షలు ఉన్న మాల మాల ఉప కులాలపై జరుగుతున్న విష ప్రచారంపై నిజం తెలపడానికే ఈ సింహగర్జన ఉద్దేశం అన్నారు. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని మేధావులు విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రజా ప్రతినిధులు మాలలకు అండగా ఉండాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలి



**నల్గొండ నవంబర్ 30(ప్రజాక్షేత్రం)**

తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ నరసింహ చారి ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్లో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహము ముందు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరినారు.విద్యార్థి జన సమితి జిల్లా నాయకులు సైదా మాట్లాడుతూ.. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని "తెలంగాణ యూత్ డే"లి గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 11 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. అన్నారు. "తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంది. తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదయ్య, B అనిల్,D సతీష్,%+% నరసింహ, వినోద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మదుకర్ రెడ్డిని కలిసిన శివ్వంపేట మండల బీజేపీ నాయకులు




**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 30.( ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండల ఎస్ ఐగా బాధ్యతలు చేపట్టున మధుకర్ రెడ్డి ని మారయపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల బీ జె పి నాయకులు ఈ సందర్బంగా మండల బీ జె పి నాయకులు మాట్లాడుతూ మండ లంలో నేరాలకు చోటులేకుండా శాంతి భద్రతలు మెరుగు పరచాలని ఎస్ ఐని కోరారు. ఎస్ ఐ మధుకర్ రెడ్డి నేరలా శాతం తగ్గించటమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి , సీనియర్ నాయకులు కొండల్ రావ్ ,బజరంగీ అంజి ,బొంది శ్రీనివాస్ , ప్రదాన కార్య దర్శి సుదర్శన్ ,మండల ఉపాధ్యక్షులు వినోద్ , బి జె వై ఎం మండల అధ్యక్షులు భాస్కర్ , బూత్ అధ్యక్షులు అనిల్ ,శివ తదితరులు పాల్గొన్నారు

# ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏ.ఎం.సి) నూతనపాలకవర్గం ప్రమాణ స్వీకారం..

## - ముఖ్యఅతిథిగాహాజరైనతెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ నియోజకవర్గం ధారూర్ మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్లో ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఎం.సీ చైర్మన్ కొత్తపల్లి విజయ భాస్కర్ రెడ్డి, ఏఐసీసీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతోష్, పీసీసీ జనరల్ సెక్రటరీ రఘువీరారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్, అమర్ పటేల్, మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు.

**ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...**



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు అందరికీ నా శుభాకాంక్షలు.చైర్మన్ నాయకత్వం లోని పాలకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నాను.రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నాం. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతే.కంప్యూటర్లు, కార్లు ఆకలి తీర్చవు, రైతు పండించిన పంటలే మన కడుపు నింపేది.అలాంటి రైతుకు సేవ చేసే అదృష్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు దక్కింది.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ఇక్కడ సౌకర్యాలు ఉండాలి.తద్వారా మీకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. రైతుల సంతోషమే మనందరికీ కావల్సింది. ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం. ఈ ఏడాది వర్షాలు మంచిగా కురిసాయి, చెరువులు, ప్రాజెక్టులు అన్ని నిండడంతో వరి సాగు బాగా పెరిగింది. దేశంలో ఇప్పటి వరకు ఎప్పుడూ పండని విదంగా ఈసారి తెలంగాణ రాష్ట్రంలో వానాకాలంలో 67 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ఇది రికార్డు. దొడ్డు రకాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటుగా గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న రకాలకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది మన ప్రజా ప్రభుత్వం. ధాన్యం కొనుగోలు కోసం 10,547 కోట్లు కేటాయించింది. రేవంత్ రెడ్డి రైతు బిడ్డ, రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు, రైతులకు మేలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో అత్యధికంగా నిధులను కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరం లోనే వ్యవసాయానికి 54,280 కోట్లు ఖర్చు చేసింది. దేశ చరిత్రలోనే ఎన్నడు లేని విదంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగింది.అర్హులైన మిగిలిన రైతులకు కూడా డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ అందుతుంది. ప్రజాప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. గత ప్రభుత్వం మాత్రం లక్ష రూపాయల రుణాలను మాఫీ చేయలేకపోయింది, అది మాటల ప్రభుత్వం ఇది చేతల ప్రభుత్వం. ఒక్క సంవత్సరం లోనే వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్తు కోసం 10,444 కోట్ల సబ్సిడీ ఇచ్చింది. గత ప్రభుత్వం భూస్వాములకు కూడా రైతుబంధు ఇచ్చింది. అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా అందించాలనే ఉద్యేశంతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది, త్వరలోనే రిపోర్టు వస్తుంది. అర్హులైన అందరికీ రైతు భరోసా అందుతుంది. ఎవ్వరు బాధపడనక్కర్లేదు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం ఇది. రైతుల కోరిక మేరకే లగచర్ల ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకున్న ఫార్మా విలేజ్ నిర్ణయాన్ని ఉపసంహరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి భేషజాలకు పోకుండా రైతులను గౌరవిస్తూ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. రైతులను గౌరవించిన ముఖ్యమంత్రిని నేను అభినందిస్తున్నాను. గత ప్రభుత్వంలో రైతులు మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా సంవత్సరాల పాటు నిరాహారదీక్షలు, ఆందోళనలు చేశారు. అయినా రైతులను ఒప్పించకుండా అర్ధరాత్రి వేలమంది పోలీసులతో గ్రామాలను ఖాళీ చేయించి లారీలలో బలవంతంగా తరలించారు. గత ప్రభుత్వం రైతుల విషయంలో అంతటి కఠినంగా వ్యవహరించింది. ఫార్మా విలేజ్ ఏర్పాటుపై ప్రతిపక్షాలు గాయ్ గాయ్ చేయడం రాజకీయం తప్ప ప్రజల మేలు కోరి కాదు. ఫార్మా విలేజ్ ఏర్పాటుతో భూములకు మంచి రేట్లు వస్తాయి, యువకులకు ఉద్యోగాలు వస్తాయి అనే ఉద్యేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంతంలో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనుకున్నారు. ఇప్పుడు ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కాబోతోంది. పరిశ్రమలు వస్తాయి, ఈ ప్రాంతంలోని యువతకు ఉపాధి కలుగుతుంది. ప్రజా ప్రభుత్వం ఏం చేసినా అది ప్రజల మేలు కోసమే, అభివృద్ధిని అడ్డుకునే వారి మాటలను నమ్మవద్దు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం.ఇప్పటికే మహిళలకు ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా అమలవుతున్నాయి.మిగిలిన హామీలను అమలు చేద్దాం అంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోవడం లేదు.గత ప్రభుత్వం కుప్పలు తెప్పలుగా అప్పులు చేసింది. ఏ సంక్షేమ కార్యక్రమం చేద్దామన్నా అప్పులు, వడ్డీలే అడ్డంపడ్తున్నాయి.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృషించింది. ఏడు లక్షల కోట్ల అప్పు చేసింది, జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేది.ప్రజా ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి గారు దీనిని సరిదిద్దడానికి కష్టపడుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం వస్తుందిరాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 18000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే అందులో 6500 కోట్లు జీతభత్యాలకు పోతుంది. మరో 6,500 కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ వాయిదాలకు చెల్లించాల్సి వస్తుంది. ఆ అప్పులు లేకపోతే హామీలు అన్ని అమలు అయ్యేవి. ప్రజలు ఈ విషయాన్ని అర్ధం చేసుకోవాలి.అయినప్పటికీ మాట ఇచ్చాం కాబట్టి హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు కష్టపడుతున్నారు. త్వరలోనే మిగిలిన హామీలు కూడా అమలు అవుతాయి.వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి తర్వాత రైతులకు ఎక్కువగా మేలు చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు నిర్మాణం చేయకుండా వికారాబాద్ జిల్లాకు సాగునీరు రాకుండా చేసింది. బి ర్ స్ నాయకులు అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారు.ఇప్పుడు రైతుల ప్రభుత్వం వచ్చింది, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా వికారాబాద్ జిల్లాకు సాగునీరు అందిస్తాను.వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను.గత పదేళ్లుగా నాతో ఉన్న వారందరికీ న్యాయం చేస్తాను.ధారూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయిస్తాను ఎన్నికల సమయంలో వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నాను.

## ఆహార కల్తీ,పాలలో కల్తీ పై వినియోగదారులకు చైతన్య సదస్సు

**నిజామాబాద్ నవంబర్:30(ప్రజాక్షేత్రం):**

ఆహార కల్తీ పై వినియోగదారుల ను చైతన్య వంతులను చేసే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా నవంబర్ 29, 30 తేదిలలో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం లో రైతులు మరియు ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు చైతన్య కార్యక్రమాలు, నిజామాబాద్ నగరంలో వివిధ రకాల పాల నాణ్యతలపై "టెస్ట్ పర్చేజ్" లు ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగాయి. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సిసీఐ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్, గౌరవ అతిథిలుగా సైంటిస్ట్ అంజయ్య, అసోసియేట్ డీన్ డా.కల్పనలు హాజరైనారు. ఆహార కల్తీ పట్ల వినియోగదారులు చైతన్య వంతులు కావడంతో పాటు, ఆహార కల్తీ బాధితులకు తగిన నష్టపరిహారం పొందడానికి వినియోగదారుల రక్షణ చట్టం 2019 ద్వారా నే సాధ్యమవుతుందని సాంబరాజు చక్రపాణి తెలిపారు. రైతు పంటల స్థాయిలో ఆహార కల్తీ నివారణకు కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సైంటిస్ట్ అంజయ్య తెలిపారు. ఆహార పదార్థాలలో కల్తీ ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్, నిల్వ ల స్థాయిల్లో ఎక్కువగా ఉంటున్నదని, కాబట్టి విద్యార్థి స్థాయిల్లో నే




ఫుడ్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నట్లు డా.కల్పన తెలిపారు. అనంతరం నిజామాబాద్ లో అమ్మకం జరుగుతున్న వివిధ రకాల పాలు, వినియోగదారులు ఉపయోగించే రెండు లేదా మూడు రోజుల ముందు గానే ప్యాకింగ్ జరుగుతున్నదని, పాలు మూడు రోజుల నిల్వ కొరకు హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి రసాయనాలు కలిపే అవకాశాలు ధృవ పడుతున్నాయని ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి కార్యావర్గం తెలిపింది. ఇందూర్ కమిటీ అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి యస్ వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, యాటకర్ల దేవేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి

### - జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్

**మెదక్ జిల్లా ఉమ్మడి నవంబర్ 30 (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా ఈ రోజు జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో వాలీబాల్ కోర్ట్ ను ప్రారంబించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. ఖాకీ బట్టలతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో క్రీడలలో పాల్గొనాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నిత్యం పని ఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు





మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ నిర్వహిస్తున్నా మన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న పోలీసు లకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. పోలీసు సిబ్బందిలో క్రీడలు తమ శారీరక దృఢత్వాన్ని నిర్ధారిస్తాయని పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని అన్నా రు. గెలుపు ఓటములు జీవితంలో భాగమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. అలాగే ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతా యన్నారు. సమాజంలో పోలీసు పాత్రఅనేది అత్యంత కీలకమని, పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి, శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి ఇలాంటి క్రీడా కార్య క్రమా లు బాగా దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్య్ర కమంలో ఆర్.ఐ శ్రీ. శైలేందర్ ఏ. ఆర్ ఎస్ ఐలు శ్రీ. నరేష్ మహిపాల్ పాల్గొన్నారు.మెదక్ జిల్లా పోలీసు ఉన్నత అధికారి, మెదక్ జిల్లా.

## రైతుల పండుగ విజయోత్సవ సభకు

**నాంపల్లి నవంబర్ 30(ప్రజాక్షేత్రం)**

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం రైతుల పండగ విజయోత్సవ సభకు నాంపల్లి మండల కాంగ్రెస్ లిపార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి గారి పిలుపుమేరకు మండలంలో ఉన్నటువంటి రైతులను మండల అధికారి ఏఓ, గారు మరియు ఏఈఓ ,గారు రైతులను బస్సులో మహబూబ్నగర్ జిల్ల ,బూత్కురుకు రైతులు బయలుదేరడం జరిగింది....




## రైతు పండుగ సభకు తరలి వెళ్తున్న



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా జిల్లా నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున వెళ్లారు నియోజకవర్గం నుండి మహబూబ్ నగర్ "రైతు పండుగ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాలాన్ని పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు,రైతు కూలీల పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా మానశ్రీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషి చేస్తున్నారని వారు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనప్రజా ప్రభుత్వనికి దక్కుతుందని వారు అన్నారు..గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోఖంలో వెలుగులు నిండాయని వారు అన్నారు. అదే విధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళాడం జరిగింది.

## నేడు...' లిమాలల ' సింహ గర్జన విజయవంతం చేయాలి'

**జహీరాబాద్ నవంబర్ 30: (ప్రజాక్షేత్రం)**



జహీరాబాద్ నేడు హైదరాబాద్ మహానగరంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభను రాష్ట్రవ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మక్తబాయి చందుకుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జన సభకు రాష్ట్రవ్యాప్తంగా మాలలు కదిలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.హలో మాల చలో హైదరాబాద్ నినాదంతో మాలలు అంతా హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు.రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, 30లక్షలు మంది మాలలు ఉన్నారన్నారు. మాలల హక్కులు,ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని కోరారు.